# కాంగ్రెస్‌కు ఓటేస్తే దాడులు, దౌర్జన్యాలు

- సీఎం కేసీఆర్ పాలనలో అల్లర్లు దూరం
- తాగునీళ్లిచ్చిన గువ్వల బాలరాజును గెలిపించుకుందాం
- ఇంటింటి ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహాగౌడ్

అచ్చంపేట, నవంబర్ 22: అచ్చంపేట ప్రజలు, అచ్చంపేట ప్రాంతం ప్రశాం తుగా ఉండాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజును గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ నర్సిం హగౌడ్ అన్నారు. గురు వారం అచ్చంపేటలోని మధురానగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. కాంగ్రెస్ వస్తే ఆగడాలు, రౌడీయిజం పెరుగుతుం దన్నారు. ఇప్పుడే కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ రాళ్లతో దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. గెలిస్తే ఏవిధంగా ఉంటుందో అర్థం చేసుకోవాలని అన్నారు. గువ్వల బాల రాజు ఉండడం వల్ల అచ్చంపేటలో ఎలాంటి దౌర్జన్యాలు, దాడులు లేవన్నారు. లేకుంటే అచ్చంపేట ఆగమైతదనే విషయాన్ని ప్రజలు గ్రహిం చాలని కోరారు. గతంలో కాంగ్రెస్ వస్తే ఎలాంటి దాడులు, దౌర్జన్యాలు జరిగాయో చూశా మన్నారు. దళారులు, పైర వీకారుల సిస్టం వస్తదన్నారు. ప్రతి పనికి కమీషన్ ఇవ్వాల్సి వస్తుం దన్నారు. అచ్చం పేటలో ప్రస్తుతం జరిగిన అభివృద్ధి, జరగాల్సిన పనులు చూసి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మధురా నగర్ కాలనీలో అనేక అభివృద్ధి పనులు చేశామని అన్నారు. రోడ్లు, డ్రైనేజీలు నూతనంగా వేశామని అన్నారు. మరిన్ని పనులు చేస్తామన్నారు. పట్టణంలో బీఆర్ ఎస్‌లోనే అభివృద్ధి పనులు పరు గులు పెడుతున్నా యని అన్నారు. అచ్చంపేట ప్రజలు ఆలో చించి నిర్ణయం తీసుకో వాలని కోరారు. ఆయన వెంబడి పట్టణ బీఆర్ఎస్ నాయకులు ముక్తాల వెంకటేశ్, భగవంత్‌గౌడ్, వెంకటేశ్, మంజూర్, శ్రీని వాసు చారి, జైపాల్‌రెడ్డి, మన్నాన్, మొయిజ్, చైతన్య చారి, కర్ణాకర్, కిట్టు, సుధాకర్, నరేశ్, కార్తీక్ పాల్గొన్నారు.



అచ్చంపేట: మధురానగర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న చైర్మన్ నర్సింహాగౌడ్



అమ్రాబాద్ : వంకేశ్వరంలో బీఆర్ఎస్‌లో చేరిన వారిని ఆహ్వానిస్తున్న విప్ గువ్వల

## బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ యువ నాయకులు

అమ్రా బాద్, నవంబర్ 22: పదర మండలం వంకేశ్వరం గ్రామానికి చెందిన బీజెపి యువ నాయకులు నార్లకంటి సంతోశ్, రవి బుధవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాల రాజు సమక్షంలో అచ్చం పేటలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానిం చారు. బీజేపీ రాష్ట్ర నాయకులు కేంద్రం నుంచి తమకు ఏవిధంగా తోడ్పాటు అందుతుందని చూస్తున్నారే తప్పా, ప్రజలకు అండగా ఉండాలనే ఆలో చన చేయడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ మాయమాటలతో గారడీ చేస్తున్నదన్నారు. అభివృద్ధికి ఆకర్శితులమై తమవంతుగా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో గువ్వల బాలరాజుకు నాయకత్వంలో పని చేసేందుకు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని చెప్పారు. గువ్వల గెలుపునకు కృషి చేస్తామన్నారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి ఎల్‌హెచ్‌పీఎస్ మద్దతు

◆ రాష్ట్ర అధ్యక్షుడు ధరావత్ గణేశ్ నాయక్



విలేకరులతో మాట్లాడుతున్న గణేశ్ నాయక్

అచ్చంపేట రూరల్, నవంబర్ 22 : భారత రాష్ట్ర సమితి పార్టీకి శాసనసభ ఎన్నికల్లో లంబాడి హక్కుల సమితి, గిరిజన విద్యార్థి సంఘం సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు ఆ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు ధారవత్ గణేశ్ నాయక్ తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలం గాణ వ్యాప్తంగా 500 జనాభా గల తండాలను నూతన పంచా యతీలుగా ఏర్పాటు చేసి మా తండాలో–మా రాజ్యం దిశగా సీఎం కేసీఆర్ అడుగులు వేసి విజయం సాధించారని అన్నారు. అలాగే అచ్చంపేట బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు నియో జకవర్గ అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఈ నేప థ్యం లోనే లంబాడీలంతా గువ్వల బాలరాజుకే మద్దతు తెలు పాలని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపుని చ్చారు. ఈ సమా వేశంలో యువ నాయకులు గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంశీ నాయక్, బొమ్మనపల్లి సర్పంచ్ రాత్లావత్ బోడ్యానాయక్, మన్ననూర్ సర్పంచ్ శ్రీరాంనాయక్, దేవదా రికుంట సర్పంచ్ బొట్టు పర్వతాలు, సూర్యా తండా సర్పంచ్ బాలునాయక్, నాగిరిజనసేవ సంఘం నాయకులు నార్యానాయక్, గోపాల్, కిషన్, కిరణ్, శివకుమార్, హీరిశ్, తరుణ్ పాల్గొన్నారు.

## గడపగడపకూ బీఆర్ఎస్ శ్రేణులు



దోమలపెంటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అమ్రాబాద్, నవంబర్ 22: అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో గడపగడపకూ బీఆర్ఎస్ నాయకులు, యువ కులు ప్రచారం నిర్వహిం చారు. బుధవారం అమ్రాబాద్ మండలం లోని దోమల పెంటలో మార్నిం గ్‌వాక్‌లో బీఆర్ఎస్ ఉపసర్పంచ్ మహేశ్, నాయకులు, యువ కులు గడపగడపకూ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి నల్లమల టైగర్ గువ్వల బాల రాజును ఎమ్మెల్యేగా గెలిపిం చాలని కోరారు. ప్రజలలో సంపూర్ణ మద్దతు గువ్వల బాలరాజుకు ఉందని స్పష్టంగా తెలుస్తుందని అచ్చంపేట నియో జకవర్గంలో గువ్వల గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విప్ గువ్వల ప్రచారం

లింగాల, నవం బర్ 22:అచ్చంపేట అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు నేడు లింగాల మండలంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చనున్నారు. ఉదయం 7గంటలకు మానాజీపేట, 7.30వల్లభా పూర్ 8.00 రాంపూర్, 9.30కో మటికుంట, 10గంటలకు దత్తారం,10.30 జీలుగుపల్లి, 11గం టలకు జీలు గుపల్లితండా , 11.30 శాయిన్‌పేట,1 గంటలకు అంబట్‌పల్లి, 2.00నల్ల కుంట, 2.30వడ్డేరా యవరం, 3.30గంటలకు రాయవరం, 5.00కేసీ తండా, 6.30క్యాంపు రాయవరం, 7.30గం టలకు ధారారంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ప్రజాప్రనిధులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సుధీర్‌గౌడ్ బుధవారం తెలిపారు.

## ప్రిసైడింగ్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి

నాగర్‌కర్నూల్, నవంబర్ 22: ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారుల (పీఓల)దేనని అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్ కుమార్ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో అచ్చంపేట నియోజకవర్గానికి కేటాయించబడిన ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహిస్తున్న రెండవ విడత శిక్షణ తరగతులను ఆయన సందర్శించారు. పోలింగ్‌కు ఒకరోజు ముందు, పోలింగ్ రోజు ఎన్నికల సిబ్బంది చేయాల్సిన పనులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు పూర్తి అవగాహనతో ఎన్నికల విధులను నిర్వహించగలరని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి ప్రతి విషయాన్ని తెలియజేసే హ్యాండ్‌బుక్‌లను తప్పనిసరిగా సరిచూసుకోవాలన్నారు. పీఓలు, ఏపీఓలు, పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి తీసుకువెళ్లే ఎన్నికల సామాగ్రిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి వెళ్లాల్సి ఉంటుందన్నారు. ఈనెల 29వ తేదీన వారికి కేటాయించిన నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకొని రిపోర్ట్ చేయాలని సూచించారు. పివో, ఏపీఓలు ఈవీఎంలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లో ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట రిటర్నింగ్ అధికారి గోపిరామ్, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసే పార్టీని ఆశీర్వదిద్దాం

● గువ్వల అమల

అచ్చంపేట రూరల్, నవం బర్ 22: ప్రజలందరి సంక్షేమాన్ని కోరేది బీఆర్ఎస్ ప్రభుత్వామని అచ్చంపేట బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాల రాజు సతిమణి అమల అన్నారు. బుధవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సిం హగౌడ్‌తో పాటు పట్టణంలోని 10వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో మమేకమై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో 65 ఏండ్లు పాలిం చిన కాంగ్రెస్ పార్టీ ప్రజల కష్టాలు తీర్చడంలో పూర్తిగా విఫలమైదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సకాలంలో ఇవ్వకుండా జాప్యం చేసి 1200 విద్యార్థి ,యువకుల ఆత్మ బలిదానాలకు కార ణమైం దన్నారు. గడిచిన పదేండ్లలో తెలం గాణ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిం దన్నారు. కమ్మరి, కుమ్మరి, మంగలి కులవృత్తుల వారికి సముచ్చిత సాధనం కల్పిం చి దన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజును బలప ర్చాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బలుస అరు ణ, బీఆర్ఎస్ నాయకులు భగవంత్ గౌడ్, మంజూర్ అహ్మద్, జైపాల్, రవి, రాజశేఖర్, సుధాకర్, మల్లేశ్, నరేశ్, రాజశేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



గిరిజన మహిళను ఓటు అభ్యర్థిస్తున్న గువ్వల అమల

## ఆన్‌లైన్‌లో వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలి

నాగర్‌క ర్నూ ల్‌టౌన్, నవం బర్ 22 : డ్యూ డేట్ ప్రకారం లబ్ధిదారులకు ముందే సమా చారం అందించి వందశాతం వ్యాక్సినేషన్ చేసి వాటి వివ రాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా ఇమ్యునైజేషణ్ అధికారి డాక్టర్.రవినాయక్ అన్నారు. బుధవారం మండలంలోని పెద్దముద్దునూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వ్యాక్సిన్ రికార్డులను, ఐఎల్ఆర్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రొటిన్ ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి బుధవారం వ్యాక్సినేషన్ కార్య క్రమం వందశాతం అమలుకు కృషి చేయాలని సూచిం చారు. వారి వెంట వైద్యాధికారి డాక్టర్ నారా యణస్వామి ఉన్నారు.

## జిల్లాలో పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలి

● జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ డాక్టర్ ఇలియాజ్

నాగర్‌కర్నూల్, నవంబర్ 22: ఈనెల 30న జరిగే పోలింగ్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్ర, రాష్ట్ర బలగాతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని అసెంబ్లీ ఎన్నికల పోలీస్ జిల్లా అబ్జర్వర్ డాక్టర్ ఇలియాజ్ పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్న ఎన్నికల సెల్ సభ్యులకు, సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్లకు, సబ్ డివిజనల్ ఆఫీసర్లతో అబ్జర్వర్ భద్రతా ఏర్పాట్లపై బుధవారం ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రెండవసారి ఎన్నికల్ సెల్ సభ్యులతో సమావేశమైన పలు విషయాలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతి పోలీస్ అధికారి ఎన్నికల నియమ నిబంధనల మేరకు నడుచుకుంటూ విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. పోలింగ్ రోజు శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కేంద్ర, రాష్ట్ర బలగాలతో భద్రత ఏర్పాట్లు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలన్నారు.